9th HAPPY ANNIVERSARY


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
9 సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 | సంచిక : 318 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | శుక్రవారం 26 జూలై 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda





# అన్నదాతకు వెన్నుదన్ను

## తెలంగాణ బడ్జెట్ రూ.2,91,159 కోట్లు

వ్యవసాయానికి
రూ.72,659 కోట్లు

### బడ్జెట్ స్వరూపం

మొత్తం బడ్జెట్ 2,91,159 కోట్లు

రెవెన్యూ వ్యయం 2,20,945 కోట్లు

మూలధన వ్యయం 33,487కోట్లు

- ప్రధాన మంత్రి ఫసల్ బీమాలో చేరుతాం
- 33 రకాల సన్న వడ్లకు రూ. 500 బోనస్
- నెహ్రూ మాటలను కోట్ చేసిన భట్టి
- ఈ ఏడాది నుంచే రైతు కూలీలకు రూ. 12 వేలు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- హైదరాబాద్ అభివృద్ధికి రూ. 10 వేల కోట్లు
- రాష్ట్రంలో డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతాం
- హోంశాఖకు రూ.9564కోట్ల కేటాయింపు
- రుణమాఫీతో కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని రుజువు చేశాం...
- బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికే సింహభాగం నిధులు కేటాయించినట్టు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇవాళ అసెంబ్లీలో ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. జవహర్ లాల్ నెహ్రూ మాటలను కోట్ చేస్తూ అన్నదాతకు పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. మొత్తం 2.91, 159 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి.. వ్యవసాయ రంగానికే 72,659 కోట్లు కేటాయించినట్టు చెప్పారు.ఇది రైతుల తలరాతలు మార్చే చరిత్రాత్మక నిర్ణయమ న్నారు. దేశ చరిత్రలో వ్యవసాయ రంగానికి ఇది ఒక మైలురాయి అని తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నా రు. రైతు భరోసా సహా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం. బడ్జెట్ కేవలం అంకెల

వివరాలు 2లో..

---

భారీవర్షాలతో పుణె మొత్తం

## మునిగిపోయింది..

ఎక్కడ చూసినా నడుములోతు నీళ్లు



హైదరాబాద్ పెన్ పవర్:రుతు పవనాల ఉధృతి దేశవ్యాప్తంగా కొనసా గుతోంది. రుతు ప్రవనాల ప్రభావంతో జోరుగా వానలు పడుతున్నాయి. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా లేకుండా

వివరాలు 2లో..

---

## గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో... కాంగ్రెస్ హామీల అమలూ అంతే నిజం

- భట్టివిక్రమార్క చదివింది బడ్జెట్టా... అప్పుల పత్రమా? అని విమర్శ
- ఆదాయం ఎలా సమకూర్చుకుంటారో బడ్జెట్‌లో చెప్పలేదన్న కేంద్రమంత్రి
- బడ్జెట్‌ను చూస్తుంటే హామీల అమలు ప్రభుత్వానికి చేతకాదని తెలుస్తోందని వ్యాఖ్య



వివరాలు 2లో..

---

## అనవసరంగా గెలిచా.. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి ఆవేదన

- అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరు బాధగా ఉందన్న ఎమ్మెల్యే
- లోపల తిట్టుకోవడం బయట చేతులేసుకుని తిరగడం మామూలుగా మారిందని విమర్శలు
- ప్రజల కోసం మాట్లాడేవారు అసెంబ్లీలో ఒక్కరూ లేరని ఆరోపణ
- ఇద్దరు మాట్లాడితే 60 మంది భజన చేస్తున్నారని ఎద్దేవా
- నాయకుల్లో బాధ్యత కొరవడిందని ఎద్దేవా



వివరాలు 2లో..

---



## పసలేని.. దిశలేని.. దండగమారి బడ్జెట్

తెలంగాణ బడ్జెట్‌పై కేటీఆర్

ఆకాంక్షలను పట్టించుకోని ఆంక్షల పద్దు అని విమర్శ

గ్యారెంటీలను గంగలో కలిపేసిన కోతల.. ఎగవేతల బడ్జెట్ అని ఆగ్రహం

డిక్లరేషన్లను బుట్టదాఖలు చేసిన... దోకేబాజ్ బడ్జెట్ అని మండిపాటు

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆకాంక్షలను పట్టించుకోని ఆంక్షల పద్దు అని విమర్శించారు. గ్యారెంటీలను గంగలో కలిపేసిన కోతల.. ఎగవేతల బడ్జెట్ అన్నారు. వాగ్దానాలను గాలికొదిలిన.. వంచనల బడ్జెట్ అని పేర్కొన్నారు. డిక్లరేషన్లను బుట్టదాఖలు చేసిన... దోకేబాజ్ బడ్జెట్ అన్నారు.

వివరాలు 2లో..

---

విభజన హామీలు

## నెరవేర్చండి

ప్రధాని మోదీకి తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల లేఖ



హైదరాబాద్ పెన్ పవర్:విభజన హామీలను నెరవేర్చాలని ప్రధాని మోదీకి తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు గురువారం జూలై 25,

వివరాలు 2లో..

---

## అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది

- రైతు వ్యతిరేక బడ్జెట్ అని ఆగ్రహం
- అట్టడుగు వర్గాల గొంతు కోసిందని ధ్వజం
- మహిళలకు వడ్డీ లేని రుణాలు పాత పథకమేనని వెల్లడి

హైదరాబాద్ పెన్ పవర్:ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది రైతు వ్యతిరేక బడ్జెట్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందన్నారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... గత ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆర్థికాభివృద్ధిని కాంక్షించి అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.
యాదవ సోదరుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గొర్రెల పంపకం పథకాన్ని మూసివేసినట్టు అర్థమవుతోందన్నారు. అట్టడుగు వర్గాల గొంతు కోసిందని ధ్వజమెత్తారు. దళితబంధు ప్రస్తావన లేదని... మత్స్యకారులకు భరోసా లేదన్నారు. అంకెలు వచ్చినప్పుడల్లా ఆర్థికమంత్రి ఒత్తిఒత్తి పలకడం తప్ప కొత్తగా ఏమీ

వివరాలు 2లో..



# సంపాదకీయం

## ప్యానిక్ అటాక్ అంటే ఏమిటి.. లక్షణాలు ఎలా ఉంటాయో తెలుసా..

ఆఫీసులో ప్రశాంతంగా పని చేసుకుంటున్న సమయంలో... ఉన్నట్టుండి ఒళ్లంతా చెమటలు పడుతున్నాయా? కడుపులో పిసికినట్టు... వాంతి వస్తున్నట్టు అనిపిస్తోందా? గుండెల్లో దడ... ఊపిరి సరిగా అందట్లేదా? అయితే ఇవన్నీ 'ప్యానిక్ అటాక్' లక్షణాలే. ఇలా మీ ఒక్కరికే కాదు... చాలామందిలో కనిపించేవే. అయితే సమస్య చిన్నగా ఉంటే... కంగారు పడనవసరం లేదు. చిన్నచిన్న చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. ఇప్పుడు ఆ చిట్కాలు ఏవో తెలుసుకుందాం. . ప్రమాదం జరగడానికి ఆస్కారం లేకపోయినా.. ఏదో జరుగుతున్నట్లు అనిపిస్తుంది కొంతమందికి. అలాగే ఎవరో తరుముతున్నట్లు భయమేయడం లాంటివి కూడా జరుగుతాయి ఇంకొంతమందికి.ఇదంతా అతితక్కువ సమయంలో.. ఉన్నట్టుండి అనిపిస్తుంది. అలాగే ఈ లక్షణాలు ఒక్కొక్కర్లో ఒక్కోవిధంగా ఉండొచ్చు. ఈ సమస్య మరీ తీవ్రంగా అనిపిస్తే మాత్రం డాక్టర్ని సంప్రదించాలి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ప్రకారం... ప్రపంచవ్యాప్తంగా 5 కోట్ల 60 లక్షల మంది ప్రజలు డిప్రెషన్తో తో, 3 కోట్ల, 80 లక్షల లమంది యాంగ్జైటీ డిజార్డర్ తో బాధపడుతున్నారు. అలాగే ఒత్తిడిలో పని చేస్తున్న ఎంతోమంది... తమ జీవితకాలంలో ఒకటి, రెండుసార్లు ఈ ప్యానిక్ అటాక్ తో ఇబ్బంది పడుతున్నారని నివేదికలో వెల్లడైంది. ఇలా ఒకటి, రెండుసార్లు అనిపించిన వాళ్లకు ఏం కాలేదు... కానీ రెగ్యులర్ గా వచ్చినవాళ్లలో చాలామందికి 'ప్యానిక్ డిజార్డర్' ఉన్నట్లు నిర్ధారణ అయింది. అలాగే పురుషుల్లో కంటే ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా ఉన్నట్లు మరికొన్ని అధ్యయనాలు చెప్తున్నాయి..

**'ప్యానిక్ అటాక్' లక్షణాలు..**

ఊపిరి సరిగ్గా అందకపోవడం
పెద్ద ప్రమాదం ముంచుకొస్తున్నట్లు అనిపించడం
ఉక్కపోతగా ఉండటం
విపరీతంగా చెమటలు పట్టడం
చలిగా అనిపించి వణుకు పుట్టడం
వికారం, కడుపులో తిప్పడం
గుండె వేగం పెరగడం
ఛాతిలో నొప్పి
ఏది జరిగినా భ్రమగా అనిపించడం

**పరిష్కార మార్గాలు...**

ఈ ప్యానిక్ అటాక్ లక్షణాలు నిమిషాల్లో తగ్గకపోయినా... తరచూ వస్తున్నా వెంటనే డాక్టర్ని సంప్రదించాలి. అప్పుడు. కండిషన్ చూసి... డాక్టర్లు సైకోథెరపీ రిఫర్ చేస్తారు. అవసరమైతే మందులు కూడా వాడాలి.
ప్రతిరోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. దానివల్ల శరీరంలో ఎండార్ఫిన్స్ అనే హార్మోన్లు విడుదలవుతాయి. అవి మనిషిని ఆనందంగా ఉండేలా చేస్తాయి.
మద్యపానం, ధూమపానం, తంబాకు, కెఫిన్ లాంటి వాటికి దూరంగా ఉండాలి.
రోజూ ఒకే సమయానికి నిద్రపోవాలి. అంతేకాదు... మనసు ప్రశాంతంగా ఉండి, కంటినిండా నిద్రపోతే శారీరక, మానసిక సమస్యలకు దూరంగా ఉండొచ్చు

**ఆఫీసులో ఇలా చేయాలి..**

ప్యానిక్ అటాక్ తో పెద్ద ప్రమాదమేమీ లేదని మనసులో అనుకోవాలి.
లక్షణాలు కనిపిస్తున్నప్పుడు... ఊపిరిని గట్టిగా, మెల్లిగా తీసుకుంటూ వదలాలి.
రెండు చేతులతో కళ్లు మూసుకోవాలి.
కూర్చుని చేతులు, కాళ్లతో చిన్నచిన్న వ్యాయామాలు చేయాలి
పాజిటివ్ ఎనర్జీని పెంచే వస్తువులు, దృశ్యాలను చూడాలి.

# అన్నదాతకు వెన్నుదన్ను

- మొదటి పేజి తరువాయి

సమాహారం కాదు. విలువలు, ఆశల వ్యక్తీకరణ కూడా. జిల్లాల మధ్య ఆదాయ అంతరాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అసమానతలు లేని సమ సమాజ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాదిలోనే రైతు కూలీలకు రూ.12వే లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు చెప్పారు. పీఎం ఫసల్ బీమా యోజనలో చేరాలని నిర్ణయించాం. రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమి యాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కల్పిస్తాం. వరి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాల ని నిర్ణయించామన్నారు. ఆయిల్ పామ్ రైతులకు సహకారం అందిస్తామని తెలిపారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇందుకోసం లక్షరూపా యల చొప్పున రుణాలు ఇవ్వనున్నామని అన్నారు. ఇందుకోసం మహిళాశక్తి క్యాంటీన్లను విస్తృతంగా ఏర్పాటు చేస్తామని. ఆర్థిక చేయూతను అందిస్తామని తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణానికి రూ. 723 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. రూ.500కే గ్యాస్
సిలిండర్ల కోసం ఉద్దేశించిన గృహ జ్యోతి పథకానికి 2,418 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని రైతు రుణమాఫీతో రుజువు చేశామని చెప్పారు. ప్రజావాణి సమస్యల మానిటరింగ్ కోసం ప్రత్యేకంగా ఒక అధికారిని ని యమించనున్నట్టు తెలిపారు. లోపభూయిష్టమైన ధరణి వల్ల చాలా మందికి రైతుబంధు, రైతుబీమా లను కూడా చాలామంది రైతులు అందుకోలేకపో యారన్నారు. ధరణి పోర్టల్ వల్ల వచ్చే సమస్యల పరిష్కారానికి ఒక క క కమిటీని వేశామని, కమిటీ అధ్య యనం పూర్తయ్యాక సరైన నిర్ణయం తీసుకుంటామ ని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, . బీసీ సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ కోసం ప్రత్యేకంగా 10 వేల కోట్లను కేటాయిస్తున్నట్టు భట్టి ప్రకటించారు. రాష్ట్రం లో డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపేందుకు చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నామని, ఇందుకోసం హెూంశాఖకు రూ.9564కోట్ల కేటాయించినట్టు తెలిపారు.

# పసలేని.. దిశలేని.. దండగమారి బడ్జెట్

- మొదటి పేజి తరువాయి

విధానం లేదు..విషయం లేదు..విజన్ లేదు..పేర్ల మార్పులతో ఏమార్చిన డొల్ల బడ్జెట్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు కత్తిరింపులు... అన్నదాతలకు సున్నం అని చురక అంటించారు. ఆడబిడ్డలకు అన్యాయం.. మహాలక్ష్ములకు మహామోసమని ధ్వజమెత్తారు. అవ్వాతాతలకు.. దివ్యాంగులకు.. నిరుపేదలకు... నిస్సహాయులకు మొండిచేయి చూపారని ఆరోపించారు. పెన్షన్ల పెంపు మాటెత్తలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
దళితులకు దగా.. గిరిజనులకు మోసం.. అంబేద్కర్ అభయహస్తం ఊసులేదు.. శూన్యహస్తమే మిగిలిందన్నారు. బడుగు.. బలహీన వర్గాలకు భరోసాలేదు.. వృత్తి కులాలపై కత్తికట్టారన్నారు. మైనార్టీలకు ఇచ్చిన మాటలన్నీ నీటి మూటలయ్యాయని విమర్శించారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు.. 4 వేల భృతి జాడా పత్తా లేదని పేర్కొన్నారు. విద్యార్థులపై కూడా వివక్ష చూపారని ఆరోపించారు. 5 లక్షల భరోసా కార్డు ముచ్చటే లేదన్నారు.
హైదరాబాద్ అభివృధిపై శ్రద్ధలేదు.. మహానగర మౌలిక వసతులకు నిధుల్లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేతన్నకు చేయూత లేదు.. ఆటో అన్నలకు అండదండ లేదన్నారు. ఆత్మహత్యపాలైన కుటుంబాలను ఆదుకోవాలన్న మానవీయ కోణమే లేదని విమర్శించారు. మొత్తంగా.. పసలేని.. దిశలేని.. దండగమారి బడ్జెట్ అన్నారు.

## అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది

- మొదటి పేజి తరువాయి

లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు లక్ష కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెప్పారని... కానీ ఇది పాత పథకమే అన్నారు.
ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేం కూడా కనీసం ఆరు నెలల సమయం ఇవ్వాలని భావించామని, తాను కూడా శాసన సభకు రాలేదని, కానీ ఈ రోజు బడ్జెట్‌ను చూస్తే ఏ ఒక్క పాలసీ ఫార్ములేషన్ జరగలేదని ఆరోపించారు. వ్యవసాయం విషయంలో తమకు స్పష్టమైన అవగాహన ఉండేదన్నారు. కానీ ఇది రైతు శత్రు ప్రభుత్వమన్నారు. ధాన్యం కొనుగోలు చేయలేదని... విద్యుత్ సరఫరా చేయడం లేదని... నీళ్లు సరఫరా చేయడం లేదని ఆరోపించారు.ఇంకా రైతుబంధు, రైతు భరోసా ప్రస్తావనే లేదన్నారు. రైతు భరోసా ఎప్పుడు వేస్తారని తమ ఎమ్మెల్యేలు అడిగితే కనీసం సమాధానం చెప్పడం లేదన్నారు. రైతులను, వృత్తి కార్మికులను ఈ ప్రభుత్వం వంచించిందన్నారు. బడ్జెట్ ప్రసంగంలా కనిపించలేదని... రాజకీయ సభలలో చెప్పినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. పారిశ్రామిక పాలసీ, ఐటీ పాలసీ... ఇలా ఏ అంశంపై స్పష్టత లేదన్నారు.

# అనవసరంగా గెలిచా.. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి ఆవేదన

**హైదరాబాద్ పెన్ పవర్:**తాను ఎమ్మెల్యేగా అనవసరంగా గెలిచి అసెంబ్లీకి వచ్చానని బాధగా అనిపిస్తోందంటూ కామారెడ్డి బీజేపీ బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరు బాధాకరంగా ఉందని పేర్కొన్నారు. లోపల ఒకరినొకరు తిట్టుకుని బయట మాత్రం చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారని విమర్శించారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసిన తనకు సభలో ఎలా వ్యవహరించాలో తెలుసని చెప్పారు.గతంలో అసెంబ్లీ మీదుగా వెళ్లేటప్పుడు ఎప్పుడెప్పుడు అసెంబ్లీకి వెళ్తానా అని అనుకునే వాడినని, ప్రజలకు ఎమ్మెల్యేలు మంచి చేస్తారని భావించేవాడినని గుర్తుచేసుకున్నారు. కానీ, కొందరు జీతాలు తీసుకుని కూడా అసెంబ్లీకి రావడం లేదని, మరికొందరు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరు నాయకులు

మాట్లాడితే మిగతా 60 మంది వారికి భజన చేస్తున్నారని దుయ్యబట్టారు. అసలు అసెంబ్లీలో ప్రజల గురించి మాట్లాడే నాయకులే లేరని, ప్రజా సమస్యల గురించి ప్రస్తావించాలన్న ఆలోచన కూడా వారికి ఉండడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఘోష నేతలకు వినపడడం లేదన్నారు. అంతమాత్రాన తానేం సత్యహరిశ్చంద్రుడిని కాదని చెప్పుకొచ్చారు.

# భారీవర్షాలతో పుణె మొత్తం మునిగిపోయింది..

- మొదటి పేజి తరువాయి

భారీ వర్షాలు ముంచెత్తు తున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్రలోని ముంబై, పుణె నగరాలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. ఎక్కడ చూసినా నడుములోతు నీళ్లు కనిపిస్తున్నాయి. దీంతో జన జీవనం స్తంభించిపోయింది.భారీ వర్షాలు,వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గురువారం నాటివర్షాలకు ఇప్పటికే నలుగురు చనిపోయారు.
పాల్ఘర్ జిల్లాలోని వాడా, విక్రమ్‌గడ్ తో పాటు రాయ్‌గఢ్ , అలీబాగ్‌లోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.
మహారాష్ట్రలో భారీవర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. గురువారం జూలై 25, 2024 నాడు కురిసిన వర్షాలకు పుణె, ముంబై వంటి నగరాలు భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారీ వర్షాల కారణంగా పుణె, కొల్హాపూర్ లోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయింది. పుణె సిటీతో పాటు పింప్రి, చించ్వాడ్, వెల్హే, మావల్ ముల్షి, ఖడక్వాస్లా ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. రాత్రంతా కురిసిన భారీ వర్షాల కారణంగా పుణెలో గురువారం నలుగురు వ్యక్తులు చనిపోయారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముంబై, పుణె, సబర్బన్ థానే, పాల్ఘర్ లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెడ్
అలర్ట్ జారీ చేసింది ఐఎండీ.
డెక్కన్ జింఖాన్ ప్రాంతంలో గురువారం తెల్లవారు జామున వరదలో ఉన్న హ్యాండ్ కార్ట్ తీసుకునే ప్రయత్నంలో ముగ్గురు వ్యక్తులు కరెంట్ షాక్ తో మృతిచెందారు. అభిషేక్ ఘనేకర్, ఆకాష్, మానే, శివ పరిహార్ తోపుడు బండ్లపై ఆహార పదార్థాలు అమ్ముతుంటారు.. గురువారం కూడా తమ హ్యాండ్: కార్ట్ లను తీసుకునే ప్రయత్నంలో విద్యుత్ షాక్ తో మృతి చెందారు. వర్షాల కారణంగా మావల్ ప్రాంతంలోని అదర్ వాడిలో కొండచరియలు విరిగిపడి ఒకరు మృతిచెందారు.

## గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో... కాంగ్రెస్ హామీల అమలూ అంతే నిజం

**హైదరాబాద్ పెన్ పవర్:**గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో... కాంగ్రెస్ హామీల అమలు కూడా అంతే నిజమని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్రమంత్రి స్పందించారు. తెలంగాణ ఆర్థిక మంత్రి చదివింది బడ్జెట్టా? అప్పుల పత్రమా? అన్నది అర్థం కావడం లేదన్నారు. ఆదాయం ఎలా సమకూర్చుకుంటారో బడ్జెట్‌లో చూపలేదని విమర్శించారు. ప్రభుత్వ భూములన్నింటినీ అమ్మాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే హామీల అమలు రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాదని తెలుస్తోందన్నారు.

**బడ్జెట్‌పై హరీశ్ రావు**

గత ప్రభుత్వం కంటే తాము ఎక్కువ అప్పులు తెచ్చుకుంటామని బడ్జెట్‌లో చెప్పారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మేనిఫెస్టోను ప్రతిబింబించేలా బడ్జెట్ ఉండాలని... కానీ దురదృష్టవశాత్తు అలా లేదన్నారు. నెలకు రూ.2500 సాయం కోసం కోటి మంది మహిళలు ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం వచ్చి ఏడు నెలలైనా ఇంకా ఆర్థిక సాయంపై నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. పెన్షన్ రూ.4 వేలకు పెంచుతామని చెప్పి, ఇప్పటికీ అమలు చేయలేదన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన షర్మిల

**పెన్ పవర్ డెస్క్:**ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వారిని ఆదుకోవాలని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ముఖ్యంగా, కోస్తా జిల్లాల్లో వర్షాలు, వరదలతో రైతులు అతలాకుతలం అయ్యారని తెలిపారు. కాలం చెల్లిన, అస్తవ్యస్తంగా మారిన కాలువల నిర్వహణ కారణంగా పంట పొలాలు నీట మునిగాయని, తీవ్ర స్థాయిలో పంట నష్టం జరిగిందని షర్మిల వివరించారు. "వరద ప్రభావిత ప్రాంతాల్లోని రైతుల దుస్థితి పట్ల మీ క్యాబినెట్ సహచరులు కానీ, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు కానీ ఒక్కరు కూడా మాట్లాడకపోవడం నిరాశ కలిగించింది. మీ ప్రభుత్వం గుప్పించిన హామీలు, వాగ్దానాలకు... మీరు వ్యవహరిస్తున్న తీరు విరుద్ధంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున మిమ్మల్ని గట్టిగా కోరుతున్నది ఏంటంటే... రైతుల కష్టాలను రాష్ట్ర ఎమర్జెన్సీగా ప్రకటించండి. రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తగిన నష్టపరిహారం చెల్లించేందుకు వీలుగా వెంటనే పలు బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి పరిశీలనకు పంపండి. కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం వల్లే పంట పొలాల మునకకు దారితీసింది. గత ప్రభుత్వం కాలువల నిర్వహణను విస్మరించింది. కాలువల మరమ్మతులకు ఉద్దేశించిన నిధులను గత ప్రభుత్వం దారిమళ్లించింది. వెంటనే కాలువల మరమ్మతులకు
నిధులు కేటాయించాలని మీ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అంతేకాదు, గత ప్రభుత్వం రైతులకు ధాన్యం సేకరణ బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసింది. ఇప్పుడు వర్షాలు, వరదలతో సతమతమవుతున్న ఆ రైతులకు బకాయిలు కూడా చెల్లించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల తన లేఖలో వివరించారు.

## 2024-25 బడ్జెట్ కు ఆమోదం తెలిపిన తెలంగాణ మంత్రివర్గం

**బడ్జెట్ పద్దును గవర్నర్‌కు అందించనున్న ఉపముఖ్యమంత్రి**

**సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం**

**12 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టివిక్రమార్క**



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర బడ్జెట్‌కు తెలంగాణ మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. బడ్జెట్ పద్దును గవర్నర్‌కు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అందించనున్నారు. బడ్జెట్ పద్దును స్పీకర్, మండలి చైర్మన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా అందించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాలులో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమైంది. రాష్ట్ర బడ్జెట్ 2024–25కు ఆమోదం తెలిపింది. మధ్యాహ్నం 12 గంటలకు భట్టివిక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

## తెలంగాణ బడ్జెట్... అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్

**ప్రతిపక్ష హెూదాలో తొలిసారి అసెంబ్లీకి కేసీఆర్**

**వెంట ఎమ్మెల్యేలు పల్లా, పాడి, మాగంటి**


**బడ్జెట్ ప్రవేశపెడుతున్న మల్లు భట్టివిక్రమార్క**



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. ప్రతిపక్ష హెూదాలో తొలిసారి ఆయన అసెంబ్లీకి హాజరవుతున్నారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసం నుంచి కేసీఆర్ బయలుదేరారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మాగంటి గోపీనాథ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్ రెడ్డి ఉన్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. బడ్జెట్ ప్రసంగం సమయంలో సభలో ఉండాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. ఈ కారణంగా ఆయన అసెంబ్లీకి హాజరవుతున్నారు. 2024–25 ఆర్థిక బడ్జెట్‌ను అసెంబ్లీలో మల్లు భట్టివిక్రమార్క, శాసనమండలిలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశపెట్టనున్నారు.

# లా అండ్ ఆర్డర్ పై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం చంద్రబాబు... ముఖ్యాంశాలు ఇవిగో!

**వరుసగా శ్వేతపత్రాలు విడుదల చేస్తున్న సీఎం చంద్రబాబు**
**నేడు శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల**
**శ్వేతపత్రంలోని అంశాలను అసెంబ్లీకి వివరించిన వైనం**



**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం చంద్రబాబు వివిధ శాఖలపై వరుసగా శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నారు. ఇవాళ శాంతిభద్రతల అంశంపై ఏపీ అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు శ్వేతపత్రంలోని అంశాలను సభకు వివరించారు. రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా పోవడానికి టీడీపీనే కారణమని స్పష్టం చేశారు.

టీడీపీ హయాంలో గతంలో హైదరాబాదులో మత కల్లోలాలను ఉక్కుపాదంతో అణచివేశామని చెప్పారు. గ్రేహౌండ్స్, ఇంటెలిజెన్స్ బ్రాంచ్ లు ఏర్పాటు చేశామని, హైదరాబాదులో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు కృషి చేశామని, తద్వారా హైదరాబాదులో పెట్టుబడులకు అంతర్జాతీయ సంస్థలు రావడానికి మార్గం సుగమం అయిందని చంద్రబాబు వివరించారు.

ఇక, రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు మానసికంగా, శారీరకంగా మనోవేదన అనుభవించారని... పోలీసుల అండతో ప్రజాస్వామ్య పునాదులపైనే దాడులు జరిగిన పరిస్థితి చూశామని అన్నారు. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పోలీసులు ఆయుధంగా మారారని వ్యాఖ్యానించారు. పోలీసులు వైసీపీ నేతలతో కుమ్మక్కయ్యారని, నిబంధనలు ఉల్లంఘించారని చంద్రబాబు ఆరోపించారు. ఐదేళ్ల పాటు వీఆర్ లోనే ఉన్న అధికారులు కూడా ఉన్నారంటే పరిస్థితి ఎలా తయారైందో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

గతంలో తనపై బాబ్లీ కేసు ఒక్కటే ఉండేదని, వైసీపీ వచ్చాక తనపై 17 కేసులు పెట్టారని వెల్లడించారు. పవన్ కల్యాణ్ పై 7 కేసులు పెట్టారని తెలిపారు. అందరికంటే ఎక్కువగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై 60కి పైగా కేసులు పెట్టారని, ప్రతిపక్ష నేతలను అణచివేసేందుకు ప్రయత్నించారని వివరించారు.

"సంగం డెయిరీలో అక్రమాలు జరిగాయని ధూళిపాళ్ల నరేంద్రను జైల్లో పెట్టారు. పులివెందులలో పోటీ చేసిన బీటెక్ రవిని జైల్లో పెట్టారు. అధికారులపై దాడి చేశారని కూన రవికుమార్ పై కేసులు నమోదు చేశారు. ఫర్నిచర్ దుర్వినియోగం చేశారని కోడెల శివప్రసాదరావుపై 18 కేసులు పెట్టారంటే వాళ్లు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో అర్థమవుతుంది. దాంతో, తీవ్ర అవమానంగా భావించిన కోడెల ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన అందరికీ తెలుసు. గత ముఖ్యమంత్రి ఇంట్లో ఇప్పటికీ ప్రభుత్వం ఫర్నిచర్ లేదా? ఇక, వంగలపూడి అనితపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు... అయ్యన్నపాత్రుడిపై ఎస్టీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు అత్యాచారయత్నం కేసు కూడా పెట్టారు. ఆరోగ్యం బాగాలేని అచ్చెన్నాయుడిని అదుపులోకి తీసుకుని 600 కిలోమీటర్లు వాహనంలో తిప్పారు. ప్రశ్నాపత్రం లీకైందని నారాయణపై కేసు నమోదు చేశారు.

రఘురామకృష్ణరాజును లాకప్ లో పెట్టి దారుణంగా చిత్రహింసలపాల్జేశారు. రఘురామను చిత్రహింసలు పెడుతుంటే ఆ వీడియో చూసి అప్పటి ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందడాన్ని ఏమనాలి? రఘురామకు ఐదేళ్ల పాటు సొంత నియోజకవర్గంలోనే భద్రత లేని పరిస్థితి కల్పించారు.

జై జగన్ అనలేదని పల్నాడులో టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్యను ఘోరంగా చంపేశారు. సీపీఎస్ కు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు ఆందోళన చేపడితే వారిపై కేసులు పెట్టారు. ఆఖరికి జర్నలిస్టులపై కూడా కేసులు పెట్టారు. తమ సమస్యలు చెప్పుకోవడానికి జగన్ ఇంటికి వెళ్లిన ఆరుద్ర అనే మహిళను చిత్రహింసలకు గురిచేశారు. దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో 300 మంది బీసీలను బలిగొన్నారు.

తన ఇంటి సమీపంలోనే మహిళపై సామూహిక అత్యాచారం జరిగితే జగన్ స్పందించలేదు. నంద్యాలలో ఆటోడ్రైవర్ అబ్దుల్ సలాంపై దొంగతనం నింద మోపి అతడి కుటుంబం ఆత్మహత్యకు పాల్పడడానికి కారకులయ్యారు. గత ప్రభుత్వ పాలనలో దేవాలయాలపై దాడులు జరిగాయి. అంతర్వేదిలో రథాన్ని కూడా తగలబెట్టారు.

నాటి జగన్ ప్రభుత్వం అమరావతి రైతులను, మహిళలను కనీసం మనుషులుగా కూడా చూడలేదు. కేసులు, అరెస్ట్ లే కాదు, కనీసం తిండి కూడా తిననివ్వకుండా చేసిన చరిత్ర నాటి ప్రభుత్వానిది.

వివేకా హత్య జరిగితే... మొదట గుండెపోటు అని, ఆ తర్వాత హత్య అన్నారు. అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు సీబీఐ వెళితే అడ్డుకున్నారు. నాలుగు దశాబ్దాల నా రాజకీయ చరిత్రలో జగన్ వంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదు. టాటా, రిలయన్స్ అధినేతల కంటే ఎక్కువ సంపాదించాలని జగన్ కోరుకుంటున్నాడు. జగన్ వంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండేందుకు అనర్హులు. అలాంటి వైసీపీ నేతలు ఇప్పుడు రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయంటూ ఢిల్లీలో నిరసనలు తెలుపుతున్నారు.

ఇప్పుడు అధికారంలో ఉంది కూటమి ప్రభుత్వం... తప్పుడు రాజకీయాలు చేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా ఎట్టి పరిస్థితిల్లోనూ సహించేది లేదు. గతంలో 24 క్లేమోర్ మైన్స్ పేల్చి నన్ను అంతమొందించేందుకు ప్రయత్నించారు.

అసెంబ్లీలో నాకు జరిగిన అన్యాయానికి కన్నీళ్లు పెట్టుకున్నాను. గత ప్రభుత్వ పాలనలో నాకు ప్రాణసమానులైన కార్యకర్తలను కోల్పోయాను. మనకు అధికారం ఇచ్చింది కక్ష సాధింపులకు కాదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా శిక్షిస్తాం. రాజకీయ ప్రేరణలతో పెట్టిన కేసులను సమీక్షిస్తాం... అక్రమ కేసులు పెట్టిన అధికారులను కూడా శిక్షిస్తాం. అక్రమ కేసుల సమీక్ష కోసం ప్రత్యేక కమిషన్ వేసేందుకు ఆలోచిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పినట్టు శాంతిభద్రతలపై లోతైన చర్చ జరపాల్సిన అవసరం ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో శాంతిభద్రతలపై ప్రత్యేక చర్చ చేపడతాం.

లా అండ్ ఆర్డర్ విషయంలో ఏపీని నెంబర్ వన్ స్థానంలో నిలపడమే మా ధ్యేయం. సోషల్ మీడియాలో మహిళలపై అసభ్య పోస్టులు పెట్టడంపై కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళలపై అసభ్య పోస్టులు పెట్టేవారిలో ఎన్డీయే కూటమి సభ్యులు ఉన్నా ఉపేక్షించను" అంటూ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ట్యూషన్ టీచర్‌తో బాలుడి ప్రేమ.. తిరస్కరించిందని క్యాష్ ఆన్ డెలివరీ ఆర్డర్లతో వేధింపులు

**చెన్నైలో వెలుగు చూసిన ఘటన**
**22 ఏళ్ల ట్యూషన్ టీచర్‌తో 17 ఏళ్ల బాలుడి ప్రేమ**
**దూరంపెట్టిందంటూ వేధింపులకు దిగిన వైనం**
**టీచర్ ఇంటి అడ్రస్‌కు వందలకొద్దీ క్యాష్ ఆన్ డెలివరీ ఆన్‌లైన్ ఆర్డర్లు**
**ఈ-మెయిల్ ఆధారంగా బాలుడి ఆట కట్టించిన పోలీసులు**



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నైలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. 22 ఏళ్ల ట్యూషన్ టీచర్‌తో ప్రేమలో పడ్డ ఓ 17 ఏళ్ల బాలుడు చివరకు ఆమెపై వేధింపులకు దిగాడు. బాధితులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు బాలుడి ఆట కట్టించారు. టీచర్ తనను దూరం పెట్టిందనే కోపంతో బాలుడు వినూత్న వేధింపులకు దిగాడు. ఆ యువతి పేరిట వాళ్ల ఇంటి చిరునామాకు వందలాది క్యాష్ ఆన్ డెలివరీ ఆన్‌లైన్ ఆర్డర్లు, 77 సార్లు ఓలా, ఊబెర్ రైడ్లు బుక్ చేశాడు. తమ ఇంటికి వరుసపెట్టి వస్తున్న డెలివరీ ఏజెంట్లు, డ్రైవర్లకు సమాధానం చెప్పలేక ఆమె కుటుంబం సతమతమైంది. చివరకు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఎవరో గుర్తుతెలియని ఫోన్ నెంబర్ నుంచి తమ కుమార్తెను వేధిస్తున్నారంటూ ఆమె తల్లిదండ్రులు ఈ నెల 2న సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఈ- మెయిల్ ఆధారంగా నిందితుడిని అరెస్టు చేసి.. రెండు సెల్‌ఫోన్లు, వైఫై రౌటర్లను సీజ్ చేశారు. అతడిని కోర్టులో హాజరుపరచగా నిందితుడి మానసిక ఆరోగ్యం గురించి కౌన్సెలింగ్ చేయించాలని న్యాయస్థానం ఆదేశించింది.

## ఈ-వ్యర్థాల తొలగింపుపై ప్రశ్నించిన ఎమ్మెల్సీలు... సమాధానమిచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**కొనసాగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలు**
**శాసనమండలికి హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**
**దేశంలో ఈ-వ్యర్థాలు అధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఏపీ టాప్-3లో లేదన్న పవన్**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యావరణ శాఖను కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. ఇవాళ ఆయన శాసనమండలికి హాజరయ్యారు. ఈ-వ్యర్థాల తొలగింపునకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్సీలు ప్రశ్నించగా, పవన్ కల్యాణ్ సమాధానమిచ్చారు. దేశంలో ఈ-వ్యర్థాలు అధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఏపీ టాప్-3లో లేదని, ఈ జాబితాలో మన రాష్ట్రానిది 12వ స్థానం అని వెల్లడించారు. రాష్ట్రంలో పలు చోట్ల రీసైక్లింగ్ యూనిట్లు ఉన్నాయని తెలిపారు. త్వరలోనే ప్రతి జిల్లాలోనూ ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ యూనిట్లు స్థాపిస్తామని, ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనిట్లు నెలకొల్పుతామని చెప్పారు. ఈ-వ్యర్థాలను సేకరించి సమర్థవంతంగా తొలగించేందుకు తమ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ముంబైకి రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**ముంబై పరిధిలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన అధికారులు**
**పరిస్థితిని సమీక్షించిన ఉపముఖ్యమంత్రులు ఫడ్నవీస్, అజిత్ పవార్**
**కొంకణ్‌లో భారీ వర్షం కురవవచ్చునని వాతావరణ శాఖ వెల్లడి**



**హైదరాబాద్ పెన్ పవర్:** ముంబైకి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. విద్యాసంస్థలు ఈరోజు పాఠశాలలకు సెలవును ప్రకటించాయి. బృహన్ ముంబై మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. పరిస్థితిని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌లు సమీక్షించారు. ఈరోజు మధ్య మహారాష్ట్రలోని కొంకణ్‌లో అత్యంత భారీ వర్షపాతం కురవవచ్చునని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు రెడ్ అలర్ట్‌ను జారీ చేసింది. ముంబైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఈరోజు ఆర్థిక రాజధానికి రెడ్ అలర్ట్‌ను ప్రకటించింది. దీంతో పాటు ఈరోజు థానే, పాల్ఘర్, పూణే, కొల్హాపూర్, సతారా, రాయ్‌గఢ్, రత్నగిరిలో ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేశారు.

## హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి: కేటీఆర్ ఆగ్రహం

**సుమారు 1000 స్వచ్ఛ ఆటోలు పనిచేయడం లేదన్న కేటీఆర్**
**బస్తీలు, కాలనీల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయన్న మాజీ మంత్రి**
**సీజనల్ వ్యాధులతో ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన**



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుమారు 1000 స్వచ్ఛ ఆటోలు పనిచేయడం లేదన్నారు. బస్తీలు, కాలనీల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయన్నారు. డెంగీ, మలేరియా, అతిసారం వంటి సీజనల్ వ్యాధులతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. చెత్త తరలింపు కేవలం కాగితాల్లో మాత్రమే కనిపిస్తోందని ఆరోపించారు. మేయర్, అధికారుల ఆకస్మిక పర్యటనలు లేకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ గాడి తప్పుతోందన్నారు. పర్యవేక్షించాల్సిన పార్ట్ టైం మున్సిపల్ మంత్రి... ఎమ్మెల్యేల కొనుగోళ్లు, ఢిల్లీ చక్కర్లలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని... నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పౌరుల ఆరోగ్యాలు కాపాడాలని సూచించారు.

## ఏపీ శాసనసభలో ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల

**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో రేపు శుక్రవారం నాడు ఆర్థిక శాఖపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనున్నారు. 2019-24 మధ్య రూ.1,41,588 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నట్లు గుర్తించారు. ఉద్యోగులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు వేల కోట్లలో ఉన్నట్లు ప్రభుత్వం తేల్చింది. పెండింగ్ బిల్లుల్లో రూ.93 వేల కోట్లు సీఎఫ్ఎంఎస్‌లోకి అప్ లోడ్ చేయలేదని ప్రభుత్వం పేర్కొంది. రూ.48 వేల కోట్ల మేర బిల్లులు అప్ లోడ్ చేసినా చెల్లింపులు జరపలేదని తెలిపింది. నీటి పారుదల శాఖ, పోలవరం బిల్లులు భారీగా పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వివిధ ప్రాజెక్టులకు చెందిన రూ.19,324 కోట్ల మేర బకాయిలను గుర్తించారు. ఆర్థిక శాఖ నుంచి రూ.19,549 కోట్ల బిల్లుల పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.14 వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు పేర్కొంది. మున్సిపల్ శాఖలో రూ.7,700 కోట్లకు పైగా బకాయిలను గుర్తించినట్లు పేర్కొంది.

## కేసీఆర్ ఇష్టంలేని పెళ్లి కొడుకులా అసెంబ్లీలో కూర్చున్నారు: యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**బడ్జెట్ అంకెలను చూడకుండానే కేసీఆర్ ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చారని విమర్శ**
**ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు నిధులు కేటాయించామన్న యెన్నం**
**రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేశారన్న కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇన్నాళ్లకు అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్ ఇష్టంలేని పెళ్లి కొడుకులా సభలో కూర్చున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎద్దేవా చేశారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... మీడియా పాయింట్‌ను బహిష్కరించిన కేసీఆరే... ఇప్పుడు అక్కడకు వచ్చి మాట్లాడారన్నారు. బడ్జెట్ బాగుందని, కానీ కేసీఆర్ చూడకుండానే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బడ్జెట్ అంకెలను చూడలేదని... చదవకుండా ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు రూ.11 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని... కానీ తాము ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చెప్పారు.

**రైతు సంక్షేమానికి పెద్దపీట: కూనంనేని సాంబశివరావు**

కష్టకాలంలో, సంక్షోభ సమయంలో ఇలాంటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సాహసోపేత నిర్ణయమని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రైతు సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. అయితే, విద్య, వైద్య రంగానికి సరైన కేటాయింపులు జరగలేదని విమర్శించారు. భవిష్యత్తులో అయినా విద్య, వైద్య రంగాలకు నిధులు కేటాయించాలన్నారు. అసంఘటిత కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుత సంక్షోభానికి గత ప్రభుత్వం చేసిన అప్పులే కారణమని విమర్శించారు. మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## శివాపురం వద్ద సొంత ఇంటి నిర్మాణ పనులను పర్యవేక్షించిన నారా భువనేశ్వరి...

**కుప్పం నియోజకవర్గంలో ఇల్లు కట్టుకుంటున్న సీఎం చంద్రబాబు**
**శివాపురం విచ్చేసిన నారా భువనేశ్వరి**
**కాంట్రాక్టర్ తో మాట్లాడి పలు సూచనలు చేసిన వైనం**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన కుప్పం నియోజకవర్గంలో సొంత ఇల్లు నిర్మించుకుంటున్నారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని శివాపురం వద్ద ఇల్లు నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో, తమ సొంత ఇంటి నిర్మాణ పనులను చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి నేడు పర్యవేక్షించారు. పనులు సాగుతున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్ కు ఆమె పలు సూచనలు చేశారు. చంద్రబాబుకు కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం కంచుకోట. ఆయన ఇక్కడ్నించి వరుసగా ఎనిమిదిసార్లు విజయభేరి మోగించారు. అయితే, సొంత నియోజకవర్గంలో ఇల్లు లేదన్న విమర్శలు ఎదుర్కొన్నారు. విమర్శలకు అడ్డుకట్టవేయాలని భావించి ఆయన ఇంటి నిర్మాణం చేపట్టారు.

# శ్రీలంకకు దెబ్బ మీద దెబ్బ.. గాయంతో జూనియర్ మలింగ ఔట్




**హైదరాబాద్ పెన్ పవర్:** సొంతగడ్డ మీద భారత్ పై సిరీస్ గెలవాలనే శ్రీలంక ఆశలు ఆవిరైపోయేలా కనిపిస్తున్నాయి. వరుస గాయాలు ఆ జట్టును వేధిస్తున్నాయి. బుధవారం (జూలై 24) సీనియర్ పేసర్ దుష్మంత చమీర దూరమైన సంగతి తెలిసిందే. అతని స్థానంలో అసిత ఫెర్నాండోకు స్థానం దక్కింది. అయితే తాజాగా మరో యువ పేసర్ నువాన్ తుషార గాయం కారణంగా టీ20 సిరీస్ నుంచి తప్పుకున్నాడు. ఈ విషయాన్ని శ్రీలంక క్రికెట్ బోర్డు గురువారం (జూలై 25) ప్రకటించింది. బుధవారం (జూలై 24) ప్రాక్టీస్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు తుషార ఎడమ బొటన వేలికి గాయమైంది. అతని స్థానంలో లెఫ్ట్ ఆర్మ్ పేసర్ దిల్షాన్ మధుశంక జట్టులోకి వచ్చాడు. 2024 టీ20 ప్రపంచ కప్‌లో తుషార అదరగొట్టాడు. మూడు మ్యాచ్ ల్లో ఎనిమిది వికెట్లు పడగొట్టి తన మార్క్ చూపించాడు. లంక దిగ్గజ పేసర్ లసిత్ మలింగ బౌలింగ్ తో తుషార అందరి దృష్టిని తనవైపుకు తిప్పుకున్నాడు. శ్రీలంక క్రికెట్ టీ20 సిరీస్ కు 16 మందితో కూడిన స్క్వాడ్ ను మంగళవారం (జూలై 23) ప్రకటించింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో భారత్, శ్రీలంక పర్యటన ప్రారంభం కానుంది. సిరీస్ లో మొదటి టీ20 జూలై 27న జరగనుండగా.. చివరి రెండు మ్యాచ్‌లు వరుసగా జూలై 28, 30న జరుగుతాయి. టీ20 సిరీస్ అనంతరం ఆగస్టు 2,4,7 తేదీల్లో వరుసగా మూడు వన్డేలు ఆడాల్సి ఉంది.

**భారత్ సిరీస్ కోసం శ్రీలంక టీ20 జట్టు**

చరిత్ అసలంక (కెప్టెన్ ), పాతుమ్ నిస్సాంక, కుసల్ జనిత్ పెరీరా, అవిష్క ఫెర్నాండో, కుసల్ మెండిస్, దినేష్ చండిమల్, కమిందు మెండిస్, దసున్ షనక, వనిందు హసరంగా, దునిత్ వెల్లలగే, మహేశ్ తీక్షణ, చమిందు విక్రమసింఘే, మతీషా పతిరానా, దిల్షాన్ మధుశంక, అసిత ఫెర్నాండో, బి. ఫెర్నాండో

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ.. దేశవాళీ క్రికెట్ బాట పట్టనున్న ఆస్ట్రేలియా క్రికెటర్లు




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగబోయే ప్రతిష్టాత్మకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25 టెస్ట్ సిరీస్ నవంబర్ 22 నుంచి జనవరి 3 వరకు జరుగుతుంది. పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు భారత్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. ఆస్ట్రేలియాలో జరిగిన చివరి రెండు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలు భారత్ గెలుచుకుంది. దీంతో ఈ సారి ఆస్ట్రేలియా సొంతగడ్డపై ఎలాగైన ఈ ప్రతిష్టాత్మక సిరీస్ గెలుచుకోవాలని చూస్తుంది. దీని కోసం ఆస్ట్రేలియా స్టార్ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాలని నిర్ణయించుకున్నారు.

ఆస్ట్రేలియాలో అత్యంత ప్రాముఖ్యమైన షెఫీల్డ్ షీల్డ్ సీజన్ అక్టోబర్ 8న ప్రారంభమవుతుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ముందు ఆసీస్ ప్రధాన ఆటగాళ్లు ఈ టోర్నీ ఆడేందుకు సిద్ధమయ్యారు. తొలి రెండు రౌండ్ లో ఆసీస్ కీలక ఆటగాళు ఆడనున్నారు. ట్రావిస్ హెడ్, అలెక్స్ కారీ, పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లియోన్, స్టీవ్ స్మిత్,కామెరాన్ గ్రీన్ మరియు మిచ్ మార్ష్, మార్నస్ లాబుస్‌చాగ్నే ఈ లిస్టులో ఉన్నారు.

నవంబర్ 4 నుంచి 18 వరకు సొంతగడ్డపై ఆస్ట్రేలియా మూడు వన్డే, మూడు టీ20 మ్యాచ్ లకు ఆతిధ్యమివ్వనుంది. ఈ సిరీస్ సమయానికి ఆసీస్ ఆటగాళ్లు షెఫీల్డ్ షీల్డ్ టోర్నీ ముగించుకొని అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెడతారు. ఆస్ట్రేలియా గడ్డపై చివరగా జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత జట్టు గెలుచుకుంది. విరాట్ కోహ్లీ సారథ్యంలో భారత్ 72 ఏళ్లలో తొలిసారి 2-1 తేడాతో ఆసీస్ గడ్డపై సిరీస్ గెలిస్తే.. 2020-21లో తాత్కాలిక కెప్టెన్ అజింక్య రహానే సారథ్యంలో 2-1 తేడాతో సిరీస్ గెలుచుకుంది. చివరిసారిగా 2023 లో నాలుగు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ను భారత్ 2-1 తేడాతో గెలుచుకోవడం విశేషం.

# సెమీస్‌లో ఇండియాతో బంగ్లాదేశ్ ఢీ.. మ్యాచ్ ఎప్పుడంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ఆసియా కప్‌లో హ్యాట్రిక్ విక్టరీ సాధించిన టీమిండియా సెమీఫైనల్‌కు చేరుకుంది. మంగళవారం జరిగిన గ్రూప్%-%ఎ చివరి మ్యాచ్‌లో 82 రన్స్ తేడాతో నేపాల్ జట్టును చిత్తుగా ఓడించి టేబుల్ టాపర్ గా నిలిచింది. ఇదే గ్రూప్ లో పాకిస్థాన్ ఆడిన మూడు మ్యాచ్ ల్లో 2 మ్యాచ్ లు గెలిచి మరో సెమీ ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గ్రూప్ బి లో శ్రీలంక ఆడిన మూడు మ్యాచ్ ల్లో గెలిచి అగ్ర స్థానంలో ఉంటే.. బంగ్లాదేశ్ రెండు విజయాలతో రెండో స్థానంలో నిలిచి సెమీస్ కు చేరుకుంది. రూల్స్ ప్రకారం గ్రూప్ ఏ లో టాపర్ గా నిలిచిన జట్టు గ్రూప్ బి లోని రెండో స్థానంలో నిలిచిన జట్టుతో ఆడాలి. అదే విధంగా గ్రూప్ ఏ లో రెండో స్థానంలో నిలిచిన జట్టు గ్రూప్ బి లో అగ్ర స్థానంలో నిలిచిన జట్టుతో మ్యాచ్ ఆడుతుంది. దీని ప్రకారం భారత్ బంగ్లాదేశ్ తో.. శ్రీలంక బంగ్లాదేశ్ తో సెమీ ఫైనల్లో తలపడాల్సి ఉంది. శుక్రవారం జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో ఇండియాతో బంగ్లాదేశ్.. పాకిస్తాన్‌తో శ్రీలంక తలపడతాయి. భారత్, బంగ్లాదేశ్ సెమీ ఫైనల్ మధ్యాహ్నం 2 గంటలకు.. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సెమీ ఫైనల్ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. ఫైనల్ ఆదివారం (జూలై 28) జరుగుతుంది. 8 జట్ల మధ్య మహిళల ఆసియా టోర్నీ నిర్వహించగా.. నేపాల్, యూఏఈ, థాయిలాండ్,మలేసియా జట్లు ఇంటిదారి పట్టాయి. వీటిలో థాయిలాండ్, నేపాల్ ఒక మ్యాచ్ లో గెలిస్తే.. యూఏఈ, మలేసియా ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఓడిపోయాయి.



ది సిజ్లింగ్ సిస్టర్ ద్వయం: నేహా మరియు ఐషా శర్మ చిత్రాలలో మెరుస్తున్నారు

# స్టన్నింగ్ సామ్.. సిట్టింగ్ పోజులో పైటను పక్కకు జరిపి



స్టార్ హీరోయిన్ సమంత.. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చి రెస్ట్ మోడల్ ఉంటున్న సంగతి తెలిసిందే. ఆ మధ్య వెకేషన్ ట్రిప్‌లు అంటూ ఫుల్ ఎంజాయ్ చేసిన ఈ భామ.. సోషల్ మీడియాలోనూ వాటిని షేర్ చేస్తూ ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంది. మధ్య మధ్యలో ఫొటోషూట్స్ కూడా చేస్తూ అభిమానులను అలరించింది. తాజాగా మరోసారి పైట పక్కకు జరిపి పింక్ కలర్ శారీలో సిట్టింగ్ పోజు ఇచ్చి ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే.. చూపు తిప్పుకోకుండా చేసే అందం, మైమరపించే నటనతో దాదాపు పదిహేనేళ్లుగా టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా హవాను కొనసాగిస్తూ దూసుకుపోతోంది టాలెంటెడ్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు. గతంలో కన్నా ఆ మధ్య పుష్పతో తన స్టార్ డమ్‌ను మరింతగా పెంచుకున్న ఈ ముద్దుగుమ్మ.. వరుస పెట్టి సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేసుకుంటూ ముందుకు వెళ్తోంది. అయితే రీసెంట్‌గా మయోసైటిక్ ట్రీట్‌మెంట్ సహా కాస్త ప్రశాంతంగా ఉండేందుకు సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. అయినా సోషల్ మీడియాలో యమ రచ్చ చేస్తూనే ఉంది. ఇందులో భాగంగానే తన పర్సనల్ విషయాలతో పాటు హాట్ ఫొటోషూట్స్?ను పోస్ట్? చేస్తూ ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. అయితే ఈ మూడు నాలుగు రోజుల నుంచి వరుసగా చీరలో అందాలను ఆరబోస్తూ రోజుకో ఫొటోను పోస్ట్ చేస్తోంది. తాజాగా పింక్ కలర్? శారీలో అదిరిపోయే పిక్?ను షేర్ చేసింది. బ్యాక్? గ్రౌండ్ కలర్ కూడా మ్యాచింగ్ అయ్యేలా పింక్? వరల్డ్?లో కనువిందు చేసింది. సిట్టింగ్? పోజులో పైటను పక్కకు జరిపి ఎద అందాలను ఎక్స్?పోజ్? చేసింది. కాస్త స్మైలింగ్ కూడా ఇచ్చింది. ఈ ఫొటోకు ఓ వేదాంతం కూడా రాసుకొచ్చింది. "సుతిమెత్తనైన ఈ చక్కటి ఎంబ్రాయడరీ కలిగి ఉన్న పింక్ కలర్?? చీర.. మీరు కలలు కనే ధైర్యాన్ని, దాన్ని సాకారం చేసుకునే అవకాశమున్న మాయాలోకానికి మార్గం చూపుతోంది. ఆకర్షితమైన ఈ మాస్టర్ పీస్ అందాలకు దాసోహమయ్యేందుకు సిద్ధంగా ఉండండి. ఎందుకంటే ఈ చక్కటి కలల ప్రపంచంలో నక్షత్రాల వెలుతురు నడుమ మీ హృదయం ఆకాశంలో తేలిపోతుంది" అని రాసుకొచ్చింది.



సాయి మంజ్రేకర్ తాజా స్పైసీ చిత్రాలు అప్రయత్నంగా స్పాట్‌లైట్‌ను దొంగిలించాయి

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com